పత్రికా ప్రకటన

# అంతర్జాతీయ స్థాయి రెటీనా సంరక్షణ అందించడానికి
# బజాజ్ గ్రూప్ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ భాగస్వామ్యం

*నివారించగల రెటీనా సంబంధిత అంధత్వ నిర్మూలన దిశలో భాగస్వామ్యం*

**జనవరి 21, 2022, హైదరాబాద్:** అంధత్వ ముఖ్య కారణాలపై కేంద్రీకరించే వివిధ అత్యుత్తమ శ్రేణి కేంద్రాలను అభివృద్ధి చేయడంలో భాగంగా, రెటీనా సంబంధిత వ్యాధులకు ఒక అత్యుత్తమ శ్రేణి సంస్థ మరియు ఒక ప్రపంచ వనరుల కేంద్రంకొరకు **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ బజాజ్ గ్రూపు**తో భాగస్వామిగా ఉంటున్నది.

భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించడానికి 2022 జనవరి 21వ తేదీన **బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బెల్) అధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శేఖర్ బజాజ్** మరియు **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్** ఒక ఒప్పందంపై సంతకాలు చేసారు. కీర్తిశేషులు **శ్రీ అనంత బజాజ్** స్మృతిలో **అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్** అని పేరు పెట్టిన ఇది ఎల్విపిఇఐలో ఒక అంతర్భాగంగా ఉంటుంది. ఈ ఉత్తమ శ్రేణి సంస్థ మరిన్ని మిలియన్ల ప్రజలకు ఎల్విపిఇఐ వ్యవస్థ ప్రత్యక్ష సేవలద్వారా మరియు సంస్థ అల్యుమ్ని మరియు భాగస్వాముల పనిద్వారా మరియు భారతదేశం మరియు ప్రపంచంలోని ఇతర భాగాలలో సామర్థ్య అభివృద్ధిద్వారా అత్యుత్తమ నాణ్యతగల రెటీనా సంరక్షణను అందించడాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. వైద్య సంరక్షణతోపాటు, ఆప్థల్మాలజిస్టులకు మరియు ఇతర నేత్ర సంరక్షణా సిబ్బందికి శిక్షణనివ్వడం, మరియు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో ఇతర నేత్ర సంరక్షణా సంస్థల సామర్థ్యాన్ని అభివృద్ధిచేయడం, భారతదేశం మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో పరిశోధనా సామర్థ్యాన్ని ప్రోత్సహించడానికి మరియు మెరుగుపరచడానికి, సామాజిక నేత్ర ఆరోగ్య కార్యక్రమాలను పెంచడం మరియు రెటీనా వ్యాధులకు మెరుగైన సంరక్షణకు సాంకేతికతను ఉపయోగించడంపై కేంద్రీకరణ ఉంటుంది.

అంధత్వ నివారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమైన ఎల్విపిఇఐ, నివారించగల అంధత్వ నిర్మూలనకు అంతర్జాతీయ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నవారిలో ఒకరు. "అన్ని రకాల అంధత్వాలను నియంత్రించడానికి మరియు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంనుంచి జటిలమైన కంటి వ్యాధుల చికిత్స మరియు పునరుద్ధరించలేని అంధుల పునరావాసంద్వారా అత్యుత్తమ శ్రేణి కేంద్రాలను మరియు ప్రపంచ స్థాయి వనరుల కేంద్రాలను అభివృద్ధిచేయడం ఎల్విపిఇఐ వ్యూహాత్మక కేంద్రీకరణ రంగాలలో ఒకటి. అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ అటువంటి ఒక కార్యక్రమం. శ్రీ శేఖర్ బజాజ్ మరియు బజాజ్ గ్రూపుతో భాగస్వామ్యంపట్ల మేము ఎంతో సంతోషిస్తున్నాము," అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

బజాజ్ గ్రూప్ సంస్థాగత సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యకలాపాలు వ్యాపారం మరియు ఉమ్మడి ప్రయోజనాలలో ధర్మకర్తృత్వ భావనను మూర్తీభవించిన వ్యవస్థాపకులు కీర్తిశేషులు శ్రీ జమ్నాలాల్ బజాజ్ దృష్టి మరియు దార్శినికతలచే మార్గనిర్దేశం చేయబడుతున్నాయి. "తమ రెటీనా కేంద్రానికి అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ అని పేరుపెట్టినందుకు ఎల్విపిఇఐకి బజాజ్ కుటుంబం ధన్యవాదాలు తెలుపుకుంటున్నది. తన శ్రేష్టత మరియు నేత్ర సంరక్షణకు ప్రపంచ స్థాయి సేవను అందించడంలో ఆవిష్కరణకు పేరెన్నికగన్న సంస్థతో భాగస్వాములమవడానికి మేము సంతోషిస్తున్నాము. ఎల్విపిఇఐ మరియు అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ సమిష్టిగా అందరికీ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోనివారికి నివారణ మరియు పునరావాస అందించడానికి సేవలను బహుళ నేత్ర సంరక్షణా కేంద్రాలద్వారా ఒక పెద్ద మార్పును తీసుకురాగలమని మేము విశ్వసిస్తున్నాము. ప్రజల జీవితాలలో ఒక మార్పు తీసుకురావడానికి అత్యాధునిక సాంకేతికతను దాతృత్వంతో మేళవించడం అనంత్ స్వప్నం. అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ ప్రారంభంతో, మెరుగైన నేత్ర ఆరోగ్యం ఉన్న భారతదేశంగురించిన ఆయన సంకల్పం నిజమవుతుంది," అన్నారు **శ్రీ శేఖర్ బజాజ్, బజాజ్ ఎలెక్ట్రికల్ లిమిటెడ్ (బెల్) అధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్.**

రెటీనా కంటిలోపలి పొర మరియు చూపుకు ఒక కీలక పాత్ర పోషిస్తుంది. ఒకసారి దెబ్బతిన్నట్లయితే, అది పునరుద్ధరించలేని విధంగా దృష్టి కోల్పోతుంది. దృష్టి హాని కలిగించే రెటినా సంబంధిత సమస్యల కొన్ని ఉదాహరణలు డయాబిటిక్ రెటినోపతి, మాక్యులర్ డీజనరేషన్, రెటినల్ డిటాచ్మెంట్, రెటినిటిస్ పిగ్మెంటోసా మరియు ఇతర వంశానుగత రెటీనా వ్యాధులు, మరియు రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ. రెటినల్ వ్యాధులవలన రాగల అంధత్వం మరియు దృష్టి వైకల్యం త్వరితంగా నిర్ధారణ చేసి, సత్వరంగా చికిత్స చేయగలిగితే నియంత్రించవచ్చు మరియు నిర్వహించవచ్చు. "అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్లో అత్యంత దయగల, అనుభవజ్ఞులైన మరియు నిష్ణాతులైన వైద్యులు, శాస్త్రవేత్తలు మరియు పరిశోధకులున్నారు. ఈ భాగస్వామ్యంతో అధునాతన రెటీనా కంటి సంరక్షణా సేవలను సమాజాల ముంగిటికి తీసుకురావడానికి, అందరికీ అందుబాటులో మరియు సరసంగా ఉండేవిధంగా మేము మా సేవలను పెంచుతాము. బజాజ్ గ్రూపుకు వారి ఉదార మద్దతుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము," అన్నారు **డా రాజా నారాయణన్, వ్యవస్థ అధినేత, అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్.**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర

సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

**బజాజ్ గ్రూప్:** 130 సంవత్సరాల క్రిందట స్థాపించబడిన "బజాజ్ గ్రూప్" మూలాలను బజాజ్ కుటుంబ పితామహుడు జమ్నాలాల్ బజాజ్ నుంచి గుర్తించవచ్చు. ఒక విజయవంతమైన వ్యాపారవేత్తే కాకుండా, జమ్నాలాల్ బజాజ్ ఒక స్వాతంత్ర సమర యోధుడు, మహాదాత మరియు మహాత్మాగాంధీకి అత్యంత సన్నిహితుడు. భారత స్వాతంత్రోద్యమంలో ఆయన ఒక ముఖ్య భూమిక పోషించారు. ఖాదీ, గ్రామీణ వికాసం, వెనుకబడ్డ జాతుల ఉద్ధరణ, మరియు ఇతర అంశాలకు మద్దతుగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. జమ్నాలాల్ జీ తదనంతరం, ఆయన జీవన మరియు వ్యాపార తత్వాన్ని ఆయన కుమారులు కమలనయన్జీ మరియు రామకృష్ణజీ విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళారు. ప్రధాన గాంధేయ విలువలపై నిర్మించబడిన బజాజ్ గ్రూప్ గర్వించదగ్గ ఒక వారసత్వాన్ని కలిగి ఉన్నది. వ్యాపారాన్ని మరింత విజయవంతమైన స్థాయికి పెంచి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి దాతృత్వ వారసత్వాన్ని కొనసాగిస్తున్న రాహుల్ బజాజ్ ప్రస్తుతం గ్రూప్ నాయకత్వం వహిస్తున్నారు. ఈరోజు బజాజ్ గ్రూప్ భారతదేశంలో అత్యంత గౌరవింపబడుతున్న మరియు ప్రఖ్యాతిగాంచిన వ్యాపార సంస్థలలో ఒకటి. గ్రూపులో 36,000మంది ఉద్యోగులున్న 40 కంపెనీలు ఉన్నాయి. బజాజ్ ఆటో, బజాజ్ ఎలక్ట్రికల్స్, బజాజ్ ఫైనాన్స్, ముకుంద్, బజాజ్ అలియాన్స్, బజాజ్ ఫైన్సర్వ్, హెర్క్యులిస్ హాయిస్ట్స్ అందులో కొన్ని. సమాజంలో మాత్రం బజాజ్ ఒక కార్పొరేట్ గుర్తింపుకంటే ఎక్కువ. అది సామాజిక సాధికారతకు ఒక ఉత్ప్రేరకం. భారతీయుల సామూహిక స్పృహలో నివసించే రెండు సాధారణ పదాలలో దాని సద్భావన ప్రతిధ్వనిస్తుంది – హమారా బజాజ్.టర్నోవర్, లాభాలు మరియు ఉత్పత్తులు మరియు సేవలపరంగా గ్రూప్ ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, పెరుగుదల, సాఫల్యత మరియు పురోగతుల నిజమైన కొలత బాలెన్స్ షీట్లు మరియు ఆర్థిక సూచికలకు అతీతంగా ఉంటుందని బజాజ్ గ్రూప్ విశ్వసిస్తుంది. అనేక దశాబ్దాలుగా తన 200+ ఎన్జీవో భాగస్వాములు మరియు సామాజిక పెట్టుబడులతో బజాజ్ గ్రూప్ కమ్యూనిటీల అవసరాలను తీర్చింది, గ్రామీణాభివృద్ధి, స్త్రీలు మరియు శిశు సంక్షేమం, విద్య, పర్యావరణ పరిరక్షణ, జాతీయ వారసత్వ పునరుద్ధరణ, పబ్లిక్ లైబ్రరీల ఏర్పాటు, హస్తకళల ప్రచారం మరియు మొత్తం సమాజ అభివృద్ధి కోసం ఆరోగ్యం, సైన్స్ మరియు టెక్నాలజీ రంగాలలో స్థిరమైన చొరవలను తీసుకుంటోంది. బజాజ్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యకలాపాలు నైతిక, విలువ-ఆధారిత మరియు పారదర్శక పనితీరుకు పునాది వేసిన శ్రీ జమ్నాలాల్ బజాజ్ దార్శనికతద్వారా మార్గనిర్దేశం చేయబడుతున్నాయి.